ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.05.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ఈరోజు ప్రశాంతంగా జరుగుతోంది.
2. ఈ ఏడాది జులై నుంచి అమలులోకి రానున్న కొత్త నేర చట్టాలు దీర్ఘకాల ప్రజల ఆకాంక్షలను ప్రతి ఫలించే విధంగా ఉన్నాయని నల్సార్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ శ్రీ కృష్ణదేవరావ్ అన్నారు.
3. స్థానిక ఫోన్ నంబర్లతో అంతర్జాతీయ టెలిఫోన్ కాల్స్ ను రాకుండా నిరోధించాలని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.
4. దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.

MLC Voting:

నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.. ఈ ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నిక కోసం మొత్తం 12 జిల్లాల్లో 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలలో మొత్తం 4లక్షల 63వేలా 839 మంది ఓటు వేసేందుకు అర్హత కలిగి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేస్తున్న తీన్మార్ మల్లన్నయాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం, తుర్కపల్లి మండల కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకోగా, BRS అభ్యర్థి రాకేశ్ రెడ్డి హన్మకొండ నగరంలోని వడ్డేపల్లి పింగళి కళాశాలలో, బి.ఆర్.ఎస్ నేత , మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటలోని జూనియర్ కళాశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య, హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటువేశారు. పోలింగ్ సరళిని, ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఖమ్మం జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఖమ్మం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటువేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి 2021లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. అయితే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ఆయన జనగామ నుంచి MLA గా గెలుపొందడంతో , MLC పదవికి రాజీనామా చేశారు. దీనితో MLC స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. MLC ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు జూన్ 5 న జరుగుతుంది. ఈ మద్యాహ్నం 12 గంటలవరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 30.06 శాతం, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 25 శాతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో 29 శాతం పైగా పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

పిటిసి,నల్గొండ, ఖమ్మం, వరంగల్

వార్తాలాప్ పిఐబి – రిపైడ్జ్

ఈ ఏడాది జూలై నుంచి అమలులోకి వస్తున్న కొత్త నేర చట్టాలు దేశంలో నేర చట్టాల స్వభావాన్ని సమూలంగా మార్చివేస్తాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ కు చెందిన పత్రికా సమాచార కార్యలయం మూడు కొత్త నేర చట్టాలపై హైదరాబాద్ వార్తాలాప్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా, సెంట్రల్ డిటెక్టివ ట్రైనింగ్ ఇనస్టిట్యూట్ - CDTI డైరెక్టర్ N రాజశేఖరన్ మాట్లాడుతూ, సంస్థాగత నేరాలను కొత్త చట్టాల పరిధిలోకి తీసుకురావటం వల్ల పలు నేరాల విచారణ వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. సామాజిక సేవ ను శిక్షగా ఆరు నేరాలలో విధించవచ్చని, అలాగే ప్రైవేటు అరెస్టు ను ఈ చట్టాలు అనుమతిస్తాయనీ అయితే ఆరు గంటలలోగా పోలీసులకు అప్పగించాలనీ పేర్కొన్నారు. అలాగే, మాబ్ లించింగ్ ను మొదటి సారి నేర చట్టాల పరిధిలోకి తెచ్చినట్లు వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ IGP, E దామోదర్ మాట్లాడుతూ దేశ ప్రజల అకాంక్షలను ప్రతిఫలించేలా చేసిన ప్రయత్నమే నూతన నేర చట్టాలని పేర్కొన్నారు. టెక్నాలజీ, ఆధునిక సదుపాయాలను నేర నిర్ధారణ కోసం వినియోగించుకునేలా నేర చట్టాలలో మార్పులను తీసుకువచ్చారని పేర్కొన్నారు కేసుల పరిష్కారానికి సమయ పరిమితిని కూడా విధించారనీ పేర్కొన్నారు. ఈసందర్భంగా, నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ Prof Srikrishna Deva Rao మాట్లాడుతూ, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ మొదటి సారి నేర చట్టాల స్వభావాన్ని సమగ్రంగా మార్చేస్తాయని అన్నారు. దీర్ఘకాల ప్రజల ఆకాంక్షలను ఈ కొత్త నేర చట్టాలు ప్రతిఫలిస్తున్నాయని అన్నారు. ఫోరెన్సిక్ పరిజ్ఞానానికి, జీరో FIR కు ప్రాధాన్యత పెంచుతూ నేర చట్టాలలో మార్పులను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.

--- MSL

**Telecom Service**

స్థానిక ఫోన్ నంబర్లతో అంతర్జాతీయ టెలిఫోన్ కాల్స్ ను రాకుండా నిరోధించాలని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. మోసగాళ్ళు అంతర్జాతీయ ఫోన్ కాల్స్ ను స్థానిక నంబర్లను ఉపయోగించి చేస్తూ సైబర్ క్రైమ్ లతో పాటు ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని టెలికాం మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు ఇటువంటి ఇన్ కమింగ్ అంతర్జాతీయ కాల్స్ ను రాకుండా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ కోరింది.

–NSD

Yerneni Sitha devi

మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి ఈ ఉదయం హైదరాబాద్ లో తుదిశ్వాస విడిచారు. ఎన్.టి.రామారావు కేబినెట్ లో ఆమె విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు యెర్నేనిసీతాదేవి స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని కైకలూరు మండలం కోడూరు. గతంలో రెండు సార్లు ఆమె ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు.

డెస్క్

Pandit Nehru:

ఈరోజు దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. న్యూఢిల్లీలోని శాంతివనంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నాయకులు సోనియాగాంధీ , పండిట్ నెహ్రూకు ఈ ఉదయం పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో జవహర్ లాల్ నెహ్రూచిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యే శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ అబిడ్స్ లో నెహ్రు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పండిట్ నెహ్రూకు నివాళులర్పించారు. ఇందిరా భవన్ లో నెహ్రు వర్ధంతి సమావేశం నిర్వహించారు. టీపీసీసీ మేధావుల సెల్ చైర్మన్ శ్యామ్ మోహన్,అధ్యక్షతన నెహ్రు ఇండియా డెమోక్రసీ అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, జీవన్ రెడ్డి, అజారుద్దీన్ నాయకులు వి. హనుమంత రావ్, మాజీ వైస్ ఛాన్సలర్ రాజన్ హర్షే, బెల్లయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

-ఎస్.డి.పి

యాడ్ పండిట్ నెహ్రూ

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలలో నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నెహ్రు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జవహర్ లాల్ నెహ్రు కు వనపర్తి జిల్లాకు అవినాభావ సంబంధం ఉందని గుర్తు చేసారు.

పి.టి.సి వనపర్తి

యాక్సిడెంట్స్

ఆంధ్రప్రదేశ్ లో ఈరోజు వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. తిరుపతి జిల్లాలో ఈ తెల్లవారుజామున చంద్రగిరి మండలం, పూతలపట్టు – నాయుడు పేట జాతీయ రహదారిపై ఒక కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో నలుగురు మరణించారు. ఇద్దరు గాయపడ్డారు. నెల్లూరు నుంచి వేలూరుకు వీరు వెళుతుండగా, ఈ ప్రమాదం జరిగింది. కృష్ణా జిల్లా బాపులపాడు మండలంలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించారు. చెన్నై – కోల్ కత్తా జాతీయ రహదారిపై కొవ్వూరు నుంచి తమిళనాడు వెళుతున్న కారు అదుపుతప్పి, డివైడర్ ను

ఢీకొనింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మరణించారు. చంద్రగిరి మండలం – సి.మల్లవరం జాతీయ రహదారిపై జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో కారు అదుపుతప్పి, డివైడర్ ను ఢీకొనడంతో కారు దగ్ధమైంది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడటంతో వారిని ఆసుపత్రికి తరలించారు.

డెస్క్

CYBER FRAUD

సైబర్ నేరగాళ్లు తన పేరుతో సోషల్ మీడియాలో శ్రీలంకలోని + 94755455869 నెంబర్ నుంచి నకిలీ ఖాతా సృష్టిం చినట్టు తన దృష్టికి వచ్చిందని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ నెంబర్ నుంచి తన పేరిట వచ్చే తప్పుడు కథ నాలు, మోసపూరిత వాట్సప్ మెసేజ్ లను జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు నమ్మరాదని, వాటిని ఫార్వర్డ్ చేయరాదని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

CAMPAIGNING TODAY

లోక్ సభ ఏడవది, చివరి విడత లోక్సభ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. NDA, ఇండీ కూటమి, ఇతర పార్టీల ప్రముఖ నాయకులు తమ అభ్యర్థుల తరఫున నియోజకవర్గాలలో ర్యాలీలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కేంద్ర హోం మంత్రి సీనియర్ బిజెపి అమిత్ షా ఈరోజు ఉత్తరప్రదేశ్ లోని ఖుషి నగర్, సలేంపూర్, చందౌలి, పార్లమెంట్ నియోజకవర్గాలలో బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా ఈరోజు వారణాసిలోని ప్రజలు, చేనేత కార్మికులు, కళాకారులతో సంభాషిస్తారు. సీనియర్ బీజేపీ నేత మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ పాటలీపుత్ర పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి తరఫున పాట్నాలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మరోవైపు జనతాదళ్ యునైటెడ్ అధ్యక్షుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నలంద పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ

ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఈరోజు హిమాచల్ ప్రదేశ్ లోని చెంబా, షాపూర్ బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

ఎన్ ఎస్ డి

Weather:

దక్షిణ తెలంగాణలో ఈ రోజు పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలుల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి రుతుపవనాలు ఆదివారం నాటికి మరింత విస్తరించి, మధ్య ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు చేరుకున్నాయి. దీనిని బట్టి రుతుపవనాలు ఈనెల 31 నాటికి కేరళ తీరాన్ని తాకవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

--పిటిసి, రాజన్నసిరిసిల్ల